క్లుప్తంగా

స్థలాలు పరిశీలన

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం, ఖానాపురంలో గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటేందుకు శుక్రవారం ఎంపీడీఓ అశోక్‌కుమార్ స్థలాలను పరిశీలించారు. శనివారం మెగా హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టనుంది. దీనిలో భాగంగా వెంచర్లలో మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్నాయా, లేదా అని పరిశీలించారు. హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

నేడు హరితహారం..

కొణిజర్ల: రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెగా ప్లాంటేషన్ కార్యక్రమం మండలంలోని గద్దలగూడెం, పెద్ద గోపతి పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఈజీఎస్ వారి ద్వారా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

కనీస వేతనం ఇవ్వాలి



తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ఎర్రుపాలెం: ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట ఆశా వర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ సగ్గుర్తి సంజీవ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశాలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల కమిటీ అధ్యక్షురాలు సుధారాణి, వెంకటరమణ, వెంకట్రావమ్మ, బాలవీరమ్మ, విమలకుమారి, పద్మ, ఏసుమణి, ఉషారాణి, కోటమ్మ, రోహిణి, రత్నకుమారి ఉన్నారు.


ఎంపీ, ఎమ్మెల్సీని కలిసిన జెడ్పీచైర్మన్

ఖమ్మం సహకారనగర్: బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రకటించటం పట్ల జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ హైదరాబాద్‌లో పలువురిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ నామా నాగేశ్వరరావులను కలిసి పుష్పగుచ్ఛాలు అందించగా... వారు కమల్‌రాజ్‌ను సన్మానించారు.

31 వరకు అడ్మిషన్లు

వేంసూరు: మండలంలోని కందుకూరు బండి సోమకాంతమ్మ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ హెచ్ఈసీ కోర్సుల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియం అనుమతి ఉండటంతో పాటు ఈ నెల 31వరకు అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందనానరు. జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖాధికారి రవిబాబు కళాశాలను పరిశీలించి అడ్మిషన్లు పెంచాలన్నారు.

పాఠశాలలో బోర్



పాఠశాలలో బోర్ ఏర్పాటు చేసిన దృశ్యం

ఏన్కూరు: మండలంలోని మేడపల్లి పాఠశాలకు బీఈఎస్ అండ్ ఎస్ఎస్ ఎడ్యూకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో బోర్ వితరణ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసి బీఈఎస్ సంస్థ బోర్ వేయించింది. కార్యక్రమంలో సర్పంచ్ గంగరత్నం, ఉపసర్పంచ్ దుర్గ, స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు షేక్ మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక

బోనకల్: మండలంలోని తహసీల్‌లో శుక్రవారం రేషన్ డీలర్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావల్లి గ్రామానికి చెందిన తోట లింగయ్య, కార్యదర్శిగా తూటికుంట్ల గ్రామానికి చెందిన మేరుగు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం జాయింట్ సెక్రటరీ సుంకర రామారావు, జిల్లా ఉపాధ్యక్షుడు బందం అచ్చయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఏలియా మృతికి సంతాపం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొత్తపల్లి ఏలియా శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు. ఈయన మృతిపట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి, కొర్రపాటి సాల్మన్‌రాజు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని అన్ని మండలాల్లోని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆచరించి వరలక్ష్మీదేవికి నోములు నోచారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిండునూరేళ్లు సౌభాగ్యవతిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకుల సమక్షంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: వరలక్ష్మీవ్రతం చేస్తున్న మహిళలు



ఏన్కూరులో..



కారేపల్లి: పెద్దమ్మతల్లి ఆలయంలో..



మధిర: ఆలయంలో కొలువు దీరిన వాసవీ మాత



తల్లాడ: అమ్మవారిని అలంకరించిన దృశ్యం



ముదిగొండ: పెద్దమండవలో..



వైరారూరల్: కొండకొడిమలో..



బోనకల్: ముష్టికుంట్ల దేవాలయంలో వరలక్ష్మీదేవి వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

తెలంగాణ దేశానికే ఆదర్శం



పెనుబల్లి: దివ్యాంగులకు ప్రొసీడింగ్స్ కాపీని అందిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

వేంసూరు/పెనుబల్లి: రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు పింఛన్ ప్రొసీడింగ్స్ పంపిణీతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా పెనుబల్లిలోని వీయం బజార్ సప్తపది ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగులకు ప్రొసిడింగ్ కాపీలను బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అందించారు. అనంతరం దివ్యాంగులతో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పెనుబల్లిలోని కోండ్రుపాడు గ్రామంలో స్వయం సహాయక మహిళా శక్తి సంఘం గ్రూప్ సభ్యులు కొనుగోలు చేసిన అగ్రికల్చర్ డ్రోన్‌ను శుక్రవారం కోండ్రుపాడు వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కొందరు మాయమాటలు చెబుతూ వస్తారని అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని అన్నారు. సత్తుపల్లి ఎస్సీ రిజర్వుడ్ స్థానం ఇక్కడ ఎస్సీలు మాత్రమే పోటీ చేస్తారని, ఇతరులకు చోటులేదని అన్నారు. ఇప్పటి వరకు పదవులు ఆశించకుండా ప్రజల మధ్యనే ఉన్నానని, నేను ఏ పదవుల కోసం తాపత్రయ పడటంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్‌డీఓ అశోక చక్రవర్తి, తహసీల్దార్ ఎంఏ రాజు, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ మోహన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మకంతో ఇంగ్లీష్ మాట్లాడండి

సత్తుపల్లి: ప్రతి ఒక్కరూ నమ్మకంతో ఇంగ్లీష్‌లో మాట్లాడాలని ఆంగ్ల మాధ్యమ వికాస శిక్షకుడు కల్లూరి శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి పాత సెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన స్పోకెన్ ఇంగ్లీష్ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యాభివృద్ధిలో ఇంగ్లీష్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఇప్పటికే సులభతరమైన పుస్తకాలను ముద్రించడం జరిగిందని, అనేక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం శ్రీనాథ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శారద, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, పవన్, నర్సింహారావు, సాంబశివరావు, లాల్ అహ్మద్, వేము రత్నాకర్, హరికిరణ్, మహ్మద్ ఆదిల్‌షరీఫ్, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆంగ్ల మాధ్యమ వికాస శిక్షకుడు కల్లూరి శ్రీనాథ్ సన్మానిస్తున్న యాజమాన్యం

తాగునీరు సరఫరా బంద్

మధిర: మధిర రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తాగునీటి పైప్‌లైన్ లీకేజీ పనులు జరుగుతున్నందున రెండు మూడు రోజుల పాటు పలు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోతుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాణిశ్రీ తెలిపారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద లీకవుతున్న పైప్‌లైన్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపడుతుండడంతో దెందుకూరు, తొర్లపాడు, తొండల గోపవరం, ఖమ్మంపాడు, చిలుకూరు, రాయపట్నం, ఇల్లూరు, మహదేవపురం, దేశినేని పాలెం, బయ్యారం, అల్లీనగరం, మడుపల్లి, ఇల్లెందులపాడు గ్రామాలకు తాగునీటి సరఫరా బంద్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. మిషన్ భగీరథ నీటిపై ఆధారపడిన గ్రామాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.



లీకేజీని పరిశీలిస్తున్న వాణిశ్రీ

పంటలు ఎండిపోతున్నాయ్..



కారేపల్లి క్రాస్‌రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

కారేపల్లి: లోవోల్టేజీ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని మండలంలోని సూర్యతండా గ్రామానికి చెందిన రైతులు కారేపల్లి క్రాస్‌రోడ్డులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. వ్యవసాయ బావులకు వెళ్లే ట్రాన్స్‌ఫార్మర్ 65కేవీతో లోవోల్టేజీ సమస్య తలెత్తిందని, దీంతో మోటర్లు కాలిపోతున్నాయని, 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి డీడీలు చెల్లించి నెలలు గడుస్తున్నా.. ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చేశారు. అనంతరం ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రైతులు సక్రు, దస్సీ, భీముడు, లక్ష్మణ్, రాజు, వీరు, బిచ్చానాయక్, బన్సిలాల్, చిన్న, వీరు, రమేష్, దేవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడను కలిసిన మదన్‌లాల్



మదన్‌లాల్‌ను సత్కరిస్తున్న మంత్రి

ఖమ్మంమయూరిసెంటర్: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు టికెట్ కేటాయించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆయన మంత్రి పువ్వాడకు పుష్పగుచ్ఛం అందజేశారు.


మధిర టికెట్‌కు కోట రాంబాబు దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న రాంబాబు

మధిర: ప్రముఖ వైద్యుడు, పొంగులేటి ముఖ్య అనుచరుడు డాక్టర్ కోటా రాంబాబు తనకు కాంగ్రెస్ పార్టీ తరపున మధిర నియోజకవర్గం పోటీకి అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో దరఖాస్తు సమర్పించారు.

వైరా టికెట్‌కు సైదులు నాయక్..



గాంధీభవన్ వద్ద నాయకులతో సైదులు నాయక్

ఖమ్మం అర్బన్: కాంగ్రెస్ నాయకుడు, ఖమ్మం 7వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ తనకు వైరా నియోజకవర్గం పోటీకి అవకాశం కల్పించాలని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో దరఖాస్తు సమర్పించారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన సర్పంచ్ విద్యాసాగర్

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం సర్పంచ్ కె.విద్యాసాగర్, ఆయన కుమారుడు ప్రశాంత్‌తో పాటు గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ శుక్రవారం రాత్రి సొంతగూటికి చేరారు. దీంతో మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబశివరావు, స్థానిక సొసైటీ చైర్మన్ మదన్‌రెడ్డిలు పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తలపరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాట్ల పింజర చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటా..

- 24 గంటలు అందుబాటులో ఉంటా..
- బీఆర్ఎస్ పార్టీలో గ్రూపులు ఏమీ లేవు
- మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్



వైరా: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: నియోజకవర్గంలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని, గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటానని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిన తర్వాత మొట్టమొదటి సారిగా వైరాకు వచ్చిన సందర్భంగా భారీ మోటర్ సైకిల్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైరా క్రాస్‌రోడ్డులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఓసారి నేను బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓడిపోయానని ఆనాటి నుంచి ఈ నాటి వరకు కార్యకర్తలకు అండగా ఉన్నానన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ నాలుగున్నరేళ్లుగా వైరా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. పార్టీ గెలుపుకు ఆయన కూడా ముందుడి నడిపిస్తానన్నారని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సారి వైరాలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో గ్రూపులకు తావులేకుండా కలిసి కట్టుగా పనిచేసి సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. అనంతరం తన ప్రచార రథం దిగి రోడ్డుపై సాష్టాంగ పడి నేలను ముద్దాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, చిరంజీవి, జెడ్పీటీసీ సభ్యుడు కనకదుర్గ, పోట్ల కవిత, బాదావత్ బుజ్జి, ఎంపీపీ పావని, వీరేందర్, సునీత, కృష్ణార్జున రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: బానోత్ మదన్‌లాల్ వైరా వస్తున్న సందర్భంగా.. బీఆర్ఎస్ కార్యకర్తలు కొణిజర్ల మండలంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం భారీ మోటార్ సైకిళ్లతో తనికెళ్ల నుంచి వైరా వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, పూలవర్షం కురిపించారు. దీంతో కొణిజర్లతో పాటు పలు మండలాల కార్యకర్తలు భారీగా తనికెళ్లకు తరలిరావడంతో కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వైరా ఏసీపీ ఎంఏ రహమాన్, సీఐ సాగర్ నాయక్‌ల నేతృత్వంలో వైరా సర్కిల్‌లోని పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కవిత, తనికెళ్ల సర్పంచ్ మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ర్యాలీ..

ఏన్కూరు: మదన్‌లాల్‌కు స్వాగతం పలికేందుకు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం ఖమ్మంకు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ బాదావత్ బుజ్జీ ఆధ్వర్యంలో కార్యకర్తలు మార్కెట్ యార్డుకు వద్దకు చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా తరలివెళ్లారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



సత్తుపల్లిరూరల్: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి



బోనకల్: ముష్టికుంట్లలో సర్వే చేస్తున్న తహసీల్దార్ చందర్

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారంలో గృహలక్ష్మి పథకం ఎంపికకు లబ్ధిదారుల దరఖాస్తులను కల్లూరు ఆర్‌డీఓ అశోక్‌చక్రవర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఈ స్క్రూట్ని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారు నివసించే ప్రదేశం, వారి ఇల్లు, పరిస్థితిపై పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ కృష్ణ, ఏపీఓ బాబురావు తదితరులు ఉన్నారు.

వల్లభి, పెద్దమండవ గ్రామాల్లో..

ముదిగొండ: అనంతరం వల్లభి, పెద్దమండవలోని గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల దరఖాస్తులను వారి ఇళ్లకు వెళ్లి ఎంపీడీఓ సూర్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులకు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తుందని పేదలకు వివరించారు.

ముష్టికుంట్లలో..

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శుక్రవారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి గృహలక్ష్మి దరఖాస్తులను తహసీల్దార్ పున్నం చందర్ పరిశీలించారు. ముష్టికుంట్ల గ్రామంలో 283 దరఖాస్తుల వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్ నాయక్, పంచాయ

పెద్దగోపవరంలో..

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తులను మండల తహసీల్దార్ ఉషాశారద పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్ తదితరులున్నారు.తీ కార్యదర్శి రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

కారేపల్లి: కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలోని అప్పాయిగూడెం, భీక్యాతండా, తులిస్యాతండా గ్రామాల్లో ఆయన మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగులు, మేదరి టోనీ వీరప్రతాప్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, భీముడు నాయక్, రాంబాబు, తాజుద్దీన్, సేట్‌రాం, తోహిద్, నాగవేణి, కుమారి, జాని, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థిక సాయం చేస్తున్న రాందాస్ నాయక్

మసీదు కమిటీ సదర్‌గా మహ్మద్ హనీఫ్

కల్లూరు: కల్లూరు జామియా మసీదు కమిటీ సదర్‌గా పట్టణానికి చెందిన మహ్మద్ హనీఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జామియా మసీదులో శుక్రవారం ముస్లిం మైనార్టీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎస్‌కే ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో ఎండీ హనీఫ్ మసీదు కమిటి సదర్‌గా ఎంపికయ్యారు. తనను సదర్‌గా ఎన్నుకున్న స్టీరింగ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. మసీదు అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మండల కమిటీ సదర్ సయ్యద్ అలీ, మాజీ మసీదు కమిటీ సదర్ ఇమామ్, ముస్లిం ప్రముఖులు సయ్యద్ అమీరుద్దీన్, సయ్యద్ ఇషాక్, ఎండీ ఇస్మాయిల్, ఎస్‌కే కమలీషా, ఎస్‌కే జాని, ఎస్‌కే మహబూబ్, ఎస్‌కే ఖాలీద్, ఎస్‌కే మధార్, ఎస్‌కే బాజి, ఎస్‌కే అక్బర్, ఎస్‌కే కమ్లి, ఎస్‌కే చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.



ఎండీ హనీఫ్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న వెంకటేశ్వర్లు

చింతకాని: మండలంలోని నాగులవంచ, అనంతసాగర్, చింతకాని గ్రామాలకు చెందిన లబ్ధిదారులు చింతకానిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న సంపత్, త్రిపాఠి, నరేష్‌బాబులకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ.50 వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, నాయకులు నాగార్జున్, గోవిందరావు, వెంకటేశ్వర్లు, పందిళ్లపల్లి ఎంపీటీసీ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం తరలిన తుమ్మల వర్గీయులు

మధిర: బీఆర్ఎస్ అధిష్టానంతో సమావేశం అనంతరం హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వస్తున్న తుమ్మల నాగేశ్వరరావుకు ఘన స్వాగంతం పలికేందుకు మధిర నుంచి ఆయన అనుచరులు భారీ కార్ల ర్యాలీతో తరలి వెళ్లారు. ముందుగా స్థానిక శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో తుమ్మల వర్గీయులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, చెరుకూరి నాగార్జున, మొండితోక సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేసిన తుమ్మలకు టికెట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఆయన రాజకీయపరంగా ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామన్నారు.



పూజలు నిర్వహిస్తున్న తుమ్మల వర్గీయులు